# ఒక మాదిగ స్మృతి

(నాగప్ప గారి సుందర్రాజు పరిచయం)



దార్ల వెంకటేశ్వరరావు

# ఒక మాదిగ స్మృతి

## (నాగప్పగారి సుందర్రాజు పరిచయం)

డా॥దార్ల వెంకటేశ్వరరావు

ప్రచురణ
తెలుగు సాహిత్య వేదిక
2007

Oka Madiga Smruti- Nagappagari Sunder Raju Parichayam
(A monograph of Nagappagari Sunder Raju)

Written by Dr. Darla Venkateswara Rao
M.A., (Telugu). M.A. (Sociology), PGDLTL, Dip.in.Skt, M.Phil., Ph.D., (Telugu)

Lecturer (Sr.Scale),
Department of Telugu,
School of Humanities,
University of Hyderabad,
Gachibowli, Hyderabad-500 046. A.P.

Home Page: www.vrdarla.blogspot.com
Email: vrdarla@gmail.com darlash@uohyd.ernet.in

040-2313 3563 (Office), 040-23136007 (Res)

*Cover Page Photo: (late) Nagappagari Sunder Raju*

First Edition: 2007
Copy Right: Author.
Copies: 500
Price: 75/-

For Copies:

M.Manju Sree, Govt, JR. Lecturer in Telugu,
House No: 4-8-89, Alamapally, Vikarabad, Ranaga Reddy Dist.

Dr. Darla Ravi Kumar, Telugu Pandit,
Cheyyeru Agraharam, Via: Anathavaram (S.O.)
East Godavari Dist., A.P., India - 533 222.

www.madigakavulu.blogspot.com

Samantara Book House, Prajasakti Book House

Visalandhra Book House, Navodaya Book House

Type Setting: Majji DurgaRao.

Printed at: Shree Graphics, Red Hills, Hyderabad.

*మాదిగ సాహిత్యాన్ని*

*ఉద్యమంలా తీసుకొచ్చిన*

*కీ.శే. నాగప్పగారి సుందర్రాజుకి ప్రేమతో...*

*- దార్ల వెంకటేశ్వరరావు*

# కృతజ్ఞతలు

ఈ పుస్తకాన్ని రాయడానికి ప్రేరణ కలిగించిన దళిత స్టూడెంట్స్ యూనియన్ వారికి ముందుగా నా కృతజ్ఞతలు

మా తెలుగుశాఖ అధ్యక్షులు, సహ అధ్యాపకులకు, హైదరాబాదు విశ్వవిద్యాలయం ఇందిరాగాంధీ స్మారక గ్రంథాలయ సిబ్బందికీ...

నన్ను ఎల్లప్పుడు ప్రోత్సహిస్తున్న ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి గారికి, ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి గారికి, ఆచార్య చేకూరి రామారావు గారికి, ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య గారికి, ఆచార్య ఆకురాతి పున్నారావు గారికి, ఆచార్య కొలకలూరి ఇనాక్ గారికి, ఆచార్య ఎండ్లూరి సుధాకర్ గారికి, డా// యోహాను బాబు గారికి నా కృతజ్ఞతలు.

నా సుఖ దు:ఖాలలో నాతో సమానంగా పయనించే నా సహ ధర్మచారిణి, నా జీవిత భాగస్వామి మంజుశ్రీకి...

నా కుటుంబ సభ్యులకు...

నాకు కుడి భుజంలా ఉండే మా తమ్ముడు డా// దార్ల రవికుమార్ కీ ధన్యవాదాలు.

నాకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పరిశోధక విద్యార్థి మజ్జి దుర్గారావుకి నా ఆశీస్సులు.

టైపు, ప్రూఫ్ రీడింగ్ లో సహకరించిన మద్దిరాల సిద్దార్థ, దార్ల సుధీర్ కుమార్ లకు అభినందనలు. పుస్తకాన్ని రాసేటప్పుడు, ప్రచురణ హడావిడిలో ఉన్నప్పుడు ఏ పని చెప్పినా విసుక్కోకుండా ప్రతి పనీ చేసి సహకరించిన దార్ల మురళీకి నా అభినందనలు.

ఈ పుస్తకాన్ని ప్రచురించిన తెలుగు సాహిత్య వేదిక వారికి నా కృతజ్ఞతలు.

ఈ పుస్తకాన్ని అందంగా ముద్రించిన శ్రీ గ్రాఫిక్స్ వారికి, ముఖ చిత్రాన్ని చిత్రించిన రవిశంకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

- *డా.దార్ల వెంకటేశ్వరరావు*

# విషయసూచిక


కృతజ్ఞతలు

ముందు మాట - *డా.దార్ల వెంకటేశ్వరరావు* -9

ఒక సాహిత్య చైతన్యం -ఆచార్య కొలకలూరి ఇనాక్ -12

సుందర్రాజు పరిచయం -17

తల్లిదండ్రులు, విద్యాభ్యాసం

దళిత సాహిత్య వేదికలో సుందర్రాజు

గుండెడప్పు వివరాలు, పునర్ముద్రణ వివాదం

మాదిగ కవుల అస్తిత్వ సమస్య

మాదిగ సాహిత్యం: చారిత్రక నేపథ్యం -32

మాదిగ సాహిత్య వేదిక స్థాపన

మాదిగ చైతన్యం : సుందర్రాజు ముందుమాట

నాగప్పగారి సుందర్రాజు కవిత్వం -48

గుండెడప్పు, చండాల చాటింపు

మాదిగ మేనిఫెస్టో, మాదిగ చైతన్యం

నాగప్పగారి సుందర్రాజు కథలు -63

విమర్శకుల ప్రశంసలు

కథా శిల్పంలో నూతన విప్లవం 'మాదిగోడు కథలు'

సుందర్రాజు పరిశోధన -69

పిహెచ్. డి. పరిశోధన, ప్రాదేశికత: లక్షణాలు

ప్రాదేశికత - కథలతో సమన్వయం

*రాయలసీమ సంస్కృతి – ప్రాదేశికత, ప్రత్యేకత*

*ప్రాదేశిక* తను పాటించిన *రచయితలు*

సుందర్రాజు ఒక మాదిగ స్మృతి -82

*సాహిత్య సభల నిర్వహణ – ప్రత్యేకత*

సుందర్రాజు చివరి రోజులు, మరణ సందేశం?

**అనుబంధం – I**

సుందర్రాజుతో ఏకలవ్య పత్రిక ఇంటర్వ్యూ –93

**అనుబంధం – II**

సుందర్రాజు లేఖ రాత ప్రతి -99

# ముందుమాట

నాగప్పగారి సుందర్రాజు 17-07-2007లో చనిపోయాడు. అతని గురించి గానీ, ఆతని సాహిత్యం గురించి గానీ నాకు తెలిసినంత వరకూ డా// ఎండ్లూరి సుధాకర్ గారు తప్ప ఒక్కరు కూడా పత్రికలలో వ్యాసాలు రాయలేదు. దళిత సాహితీ వేత్తలు దళితుల్లోని కొన్ని ఉపకులాల వారి మరణాలకే సంస్మరణ సంచికలు వేస్తున్నారు. ఒక దళిత పత్రిక వాళ్ళు నాగప్పగారి సుందర్రాజు గురించి ప్రత్యేక సంచిక వేస్తామంటూనే రోజులు గడిపేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక గొప్ప సాహితీ వేత్త మరుగున పడిపోయే పరిస్థితులు కలుగుతున్నాయని అనిపించింది.

నాగప్పగారి సుందర్రాజు ఆశించిన మాదిగ సాహిత్య ధోరణినీ, దాన్ని తీసు కొచ్చిన ఆ సాహితీ వేత్తనీ నామమాత్రంగా స్పర్శించు కోవడమే తప్ప, అతని వ్యక్తిగత వివరాలు తెలియడం లేదు. ఇది సాహిత్య చరిత్రకు చాలా నష్టం కలిగించే చర్య. నా శక్తి యుక్తుల మేరకు దీన్ని కాపాడాలని భావించాను. అతని పుస్తకాలు ఇప్పటికే కనుమరుగై పోతున్నాయి. చూస్తూ చూస్తూ ఇలా అతని చరిత్ర మరుగున పడిపోవడం బాధాకరమనిపించింది.

ఈ నేపథ్యంలో హైదరాబాదు విశ్వవిద్యాలయంలో 22-07-2006న దళిత స్టూడెంట్స్ యూనియన్ వారు సుందర్రాజు సంస్మరణ సభను ఒకటి ఏర్పాటు చేస్తునామన్నారు. దానికి నన్ను సభాధ్యక్షులుగా ఉండమన్నారు. ఆ సందర్భంగానే ఒక కర పత్రం కూడా రాయమని కొంత మంది విద్యార్థులు నన్ను కోరారు. అప్పుడు కరపత్రం కోసం రాసిన వ్యాసం ఒక బుక్ లెట్ గా ప్రచురించాను. దాన్ని ఆ రోజు జరిగన సంస్మరణ సభలో మేరీ మాదిగ, జాజుల గౌరి ఆ పుస్తకాన్ని

ఆవిష్కరించారు. ఆ తర్వాత దీన్ని మరింత వివరంగా రాయాలని భావించి ఆ వ్యాసాన్ని పెంచి ఈ రూపంలోకి తీసుకొచ్చాను.

నాగప్పగారి సుందర్రాజుతో నిజానికి నాకున్నది చాలా తక్కువ పరిచయమే. అయినా ఆ తక్కువ సమయంలో కూడా ఎక్కువ అనుబంధాన్ని పెనవేసుకున్నాను. అతడు కూడా నన్ను అంత ఆత్మీయంగా దగ్గరకు తీసుకున్నాడు. అతను రాసిన *"ఔను నేను దేశద్రోహినే"* కవిత చదివి అతని దగ్గరకు వెళ్ళాను. అప్పటికి నేను ఎం.ఏ.లో ఉన్నాను. అతను డాక్టరేట్ చేస్తుండే వాడు. మేమిద్దరం దళితుల గురించి మాట్లాడుకోవడం ద్వారా అతని ఆలోచనలు నచ్చి నేను అతనికి మరింత దగ్గరయ్యాను.

కలిసినప్పుడల్లా క్యాంపస్ పరిస్థితులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల స్థితిగతుల గురించి చర్చించుకొనే వాళ్ళం. ఆ చర్చల్లో నుండే మాదిగ సాహిత్య వేదిక రూపకల్పన జరిగింది.

మాదిగ సాహిత్య వేదికకు నన్ను వ్యవస్థాపక సంయుక్త కార్యదర్శిగా నియమించాడు. అప్పటికే మాదిగ దండోరా ఉద్యమం మాదిగల సమస్యలను ప్రజలందరి ముందుకీ తీసుకొస్తుంది.

ఈ పరిస్థితుల్లో మాదిగ సాహితీ వేత్తలను జాగృతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని కూడా భావించాడు. క్యాంపస్ కే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ సాహిత్య వేదికను విస్తరించాలని కలలు కన్నాడు.

కవిత్వం, కథ, నవల ... ఇలా అన్ని ప్రక్రియల్లోనూ మాదిగ రచనలను తేవాలనుకున్నాడు. *'మాదిగ చైతన్యం'* కవితా సంకలనానికి నా పేరుతోనే పత్రికా ప్రకటన ఇచ్చి కవితలను సేకరించేలా చేశాడు.

సుందర్రాజుతో నాకున్నది తక్కువ పరిచయమే అయినా, అతని ఆలోచనల్లో మాదిగల చరిత్ర, సాహిత్యం, సంస్కృతి గురించిన తపన

ఎక్కువగా గమనించాను. అతని ఆశయం పూర్తిగా నెరవేరకుండానే అకస్మాత్తుగా మరణించాడు. అతనిని గుర్తు చేసుకోవడం అంటే మాదిగల్ని, మాదిగ సాహిత్యాన్ని గుర్తు చేసుకోవడమే. మాదిగ సాహిత్యాన్ని గుర్తు చేసుకోవడం అంటే నాగప్పగారి సుందర్రాజుని కూడా తప్పని సరిగా గుర్తు చేసుకోవడమే.

తెలుగు సాహిత్యం ఇప్పుడు మాదిగ సాహిత్యాన్ని ఒక ధోరణిగా గుర్తించక తప్పని పరిస్థితి ఏర్పడింది. అలాగే మాదిగ సాహిత్యం నుండి సుందర్రాజుని విడదీసి చూడలేని పరిస్థితీ ఉంది. అందువల్ల సాహితీ వేత్తలు సుందర్రాజుని అనివార్యంగానైనా గుర్తు చేసుకోవలసిందే. ఒక సాహిత్య ధోరణికే కారణమైన సుందర్రాజుని గుర్తు చేసుకోవడం సాహితీ వేత్తలకూ, మరీ ముఖ్యంగా మాదిగలకూ ఒక తప్పని సరి అవసరం. దీనిలో భాగంగానే ఈ పుస్తకాన్ని రాశాను.

పుస్తకంలో ప్రధానంగా అతని లక్ష్యాలను, ఆశయాలను, స్పందనలను, అనుభూతులను రికార్డ్ చేశాను. దీన్ని చదివిన ప్రేరణతో మీరూ అతను గురించి ఏమైనా రాసి ఉంటే నాకు పంపించండి. మలి ముద్రణలో వాటిని చేర్చడానికి ప్రయత్నిస్తాను. సాహిత్యానికే తన జీవితాన్ని అంకితం చేసిన సుందర్రాజుని మాత్రం స్మరించు కోవడం తెలుగు సాహిత్యం చదివే వారందరి విధిగా భావిస్తున్నాను. దీన్ని అతనికి అంకితం చేస్తున్నాను.

- డా// దార్ల వెంకటేశ్వరరావు

# ‘ఒక సాహిత్య చైతన్యం’

"సామాజిక జీవనానికి, సాహిత్య సముద్భావానికి అవినాభావ సంబంధ అనివార్య సూత్రం. అది సామాజిక పరివర్తనం. అనంతర సాహిత్య నిర్మాణం.

చాలా సాహిత్య ఉద్యమాలకు సామాజిక నేపథ్యం అస్పష్టంగా ఉంది. లేదన్నా పొరపాటు కాదు. తెలుగు అపవాదం కాదు. చాలా సాహిత్య ఉద్యమాలు మెరుపు మెరిసినట్లు మెరిసి తెర మరుగైపోతాయి. కారణం దానికి సామాజిక ప్రాగ్భూమి లేకపోవటమే.!

మాదిగ సాహిత్య సృష్టి మెరుపు కాదు. సూర్యోదయం. మాదిగలు ఐక్యంగా హక్కుల కోసం పోరాడటం ఒక సామాజిక పరివర్తన. ఒక సాహిత్య చైతన్యం.

పల్లె నుంచి పట్టణం దాకా, మండలం నుంచి రాష్ట్రం దాకా, మాదిగలు వేస్తున్న దండోరా నిన్న, మొన్న ప్రారంభమైంది కాదు. పదేళ్ళ చరిత్ర ఉంది. మూడేళ్ళ నాడు ఉద్యమైంది.

మాదిగ సోదరులు కలిసి కట్టుగా ఒక్క మాట మీద, ఒక్క బాట మీద సమైక్యంగా లక్ష్య సాధనకు పోరాడుతున్న తరుణమిది. దళితుల రిజర్వేషన్లలో ఎ.బి.సి.డి. వర్గీకరణ కోరిన మాదిగలు లక్షల మంది రాష్ట్ర రాజధాని నడిబొడ్డున జోరువానలో నిద్రలేక, తిండిలేక, చంటి పిల్లలతో, చంకన పిల్లలతో తడుస్తూ, వణుకుతూ 24 గంటలూ నిలబడ్డ చారిత్రక సంఘటన ఒక్కటి చాలు ఈ ఉద్యమాన్ని అంచనా వేయటానికి.

ఎక్కడ దండోరా నిర్వహించినా ఆదోనిలో, అనంతపురంలో, వరంగల్లులో వేలాది మంది మాదిగలు పనులు మానుకుని పస్తులతో హాజరుకావటం క్రమ శిక్షణతో సభల్ని దిగ్విజయంగా చేయటం చూచి ఈ చైతన్యాన్ని వొళ్ళు దగ్గురుంచుకుని అంచనా వేయవలసి ఉంటుంది.

ఈ మాదిగలు సమ్మె చేయటానికి కూలికి వచ్చిన వాళ్ళు కాదు. దండోరాను సొంతం చేసుకున్న వాళ్ళు. వారి రోజు కూలీని ఇచ్చి లారీలు తీసుకొచ్చిన వాళ్ళు. ఈ రోజుల్లో కూలీ ఇవ్వకుండా ఒక్కణ్ణి కూడా వీధిలోకి ఏ రాజకీయ పక్షం లేని మాదిగలు లక్షల్లో పాల్గొంటున్న సామాజిక ఉద్యమం. ఇది సామాన్య ప్రజల చైతన్యోజ్జ్వల చారిత్రక ఘట్టం. దీని వేడి వాడి కరకు, చురుకు మునుపు ఏ ఉద్యమానికీ లేదు. దళితుడు కంటం కంచు గళంగా మారింది. మాదిగ పీడన కుంభ స్థలాన్ని పగలగొడుతున్నాడు. అవమానం మీద ఇది తిరుగు బాటు అసమానత మీద గండ్ర గొడ్డలి. సమానత్వం కోసం మాదిగ గుండెబ్బు లుబ్బించి జబ్బలెగ్గట్టి శిరస్సెత్తుకుని 'అహంకారం శిరస్సు' వంచుతూ దొమ్మ పొగరుతో అహంకారం విరిస్తున్న సమయమిది.

ఈ సామాజిక ఉద్యమం నేపథ్యంగా వెలువడుతున్న కవిత్వం విశేషంగా మాదిగ సాహిత్యం సామాన్య దళిత సాహిత్యం. ప్రత్యేకంగా మాదిగ సాహిత్యం ఇది బలమైన సాంఘిక ఉద్యమ పునాది మీద ప్రభవిస్తున్న విశిష్ట సాహిత్యం. ఈ కవిత్వం మాదిగ జీవితాన్ని కళ్ళకు కట్టి సమాజానికి చూపిస్తుంది.

మాదిగల జీవితం విశ్వాసాలు, ఆచారాలు, త్యాగాలు, ప్రేమలు, వాత్సల్యాలు ఈ కవిత్వం అందంగా అందించింది. మాదిగల వృత్తి మీద సాధికారమైన అహంకారం ప్రకటించింది. మాదిగల మనస్తత్వంలోని సున్నితత్వం, నైరాశ్యం, సహనశీలం, అక్షర సుందరంగా అందించింది. మాదిగ జీవిత సౌదర్యం, సౌకుమార్యం, సౌభాగ్యం, సౌశీల్యం, సౌభ్రాతృత్వం ఆనందావధులుగా కనిపిస్తాయి. మాకు బాల్యం నుంచి సుపరిచితమైన సుందర దృశ్యాలు సురుచిత స్వప్నాలు సుకుమార సౌందర్యాలు అద్భుతంగా సాక్షాత్కారం అవుతాయి.

ఈ కవిత్వంలో రక్తంతో పండిన చేతులున్నాయి. ఎంత అందమైన దృశ్యం. నానుతున్న చర్మం కనిపిస్తుంది. ఎంత -పరిశుభ్రత. మీకు సువాసన స్వరూప స్వభవాలు తెలియాలంటే, మా అన్న దమ్ముల్ని అక్క

చెళ్ళెల్లను చూడండి. మీకు రాసి వాక్యంలో రహస్యం తెలుస్తుంది. ఉప్పూకారం ఉన్న ఆందం మాది. చప్పిడి సౌందర్యం కాదు.

" ఎండు తునకల' రుచి స్వర్గానికి ఒక మెట్టు అవతలే. జీవితం వెదుక్కోవలసిన దశలో మేం అన్నం వెదుక్కోవలసి రావటం ఎంత దృరదుష్టకరం.

మాల మాదిగల అన్నదమ్ములం. మాలో మాకు సమస్యలుండచ్చు. మేం దాయాదులం. మాకు పోరు తప్పక పోవచ్చు అంత మాత్రాన మేము అన్నదమ్ములం కాకపోము. మన భారతమే అన్నదమ్ముల కురుక్షేత్రం. ఎక్కడికి పోతుంది వారసత్వం. ఇది ఈనాటిదా? వేదం కంటే ముందటిది. పోరాటం అనివార్యం; ఎవరూ ఉలిక్కి పడనక్కరలేదు.

ఐకమత్యం అద్భుత గుణమే. అన్నదమ్ములు ఐక్యంగా ఉండవల్సిందే. ఐకమత్యం పేరుతో దోపిడిని, వంచనను, దగాకోరుతనాన్ని మాదిగలు ఇకపై సాగనివ్వరు.

మాదిగోడు అన్నం తిన్నానా? అని కక్కుకునే వాళ్ళు ఇంతకాలం నుంచి తింటున్నది మాదిగోడి కూడేనని తెలుసుకుని ఊపిరాడక బిత్తరపోయే కాలం వచ్చింది. అసమానతాధాంకారాన్ని అంతం చేసే అద్భుత అక్షర దీప్తులీ కవితలు.

గాయం ఉంటే నొప్పి ఉంటుంది. శ్రమించే వాడి సొంతం గాయం. గాయంలేని వాళ్ళు న్యాయం చేయలేని వాళ్ళు గాయం న్యాయమూర్తి మా శరీరాలన్నీ గాయల కుంచెలు.! అంతర్గత వివక్ష మీద మాదిగ గళం గుండె డప్పు దండోరా వేస్తుంది.

ఊళ్ళో రంకె వేసే ఏర్రెడ్లకు గుదేలు కట్టి తిత్తి ఒలిచే ఒడును తెలిసిన వాళ్ళు ఆరెకు పదును పెడుతున్నారు జాగ్రత్త!

పెద్దింటోళ్ళని, అరుధతీయుల్ని, ఆది జాంబవంతుల్ని, అసలు సిసలు మాదిగ వాళ్ళను చిన్నింటి వాళ్ళను చేయటానికి కుట్రపన్నే కుళ్ళుచూపుల సన్నాసుల మీద శ్వేతపత్రం విసురుతున్నారు కవులు.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=210